# ఎం.ఏ. తెలుగు కోర్సు ప్రణాళిక దాని ఉపయోగాలు

పాలమూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, ఎం. ఏ. తెలుగు రెండు సంవత్సరాలకు అనుగుణంగా నాలుగు సెమిస్టర్ లలో సబ్జెక్టు అనుభవం కలిగిన అధ్యాపకులచే ఈ క్రింది విధంగా పాఠ్యప్రణాళికను (సిలబస్) ను తయారు చేశారు. ఇందులో భాగంగా భాష, సాహిత్యం, వ్యాకరణం, విమర్శ మొదలగునవి ఉన్నాయి. అట్టి పేపర్ల అంశాలు, ఉపయోగాలు గమనిద్దాం.

## మొదటి సెమిస్టర్ పేపర్స్

### 1.ప్రాచీన సాహిత్య - చరిత్ర(101)

ప్రాచీన సాహిత్య చరిత్ర పేపర్లో ప్రాచీన కవులను గురించి వారు రాసిన రచనలను గురించి తెలుసుకుంటారు. ప్రాఙ్నాన్నయ యుగము మొదులుకొని ఆధునిక యుగము వరకు ఉన్న కవులను క్షుణ్ణంగా తెలుసుకుంటారు. ప్రాచీన కవుల రచన శైలిని, సాహిత్యాన్ని నేర్చుకుంటారు.

### 2.సంప్రదాయ కవిత్వం - పాఠ్యాంశాలు(102)

పద్యాల రూపంలో ఉన్న కావ్యాలను రాసినటువంటి కథలను తెలుసుకుంటారు. ఈ కథల ద్వారా జీవితానికి సమన్వయం చేసుకోవచ్చు. ఒక వ్యక్తిలో మార్పు తీసుకురావాలంటే ఈ కథల ద్వారా గ్రహించవొచ్చు.

### 3.అలంకార శాస్త్రం (103)

భారతీయులఅలంకార శాస్త్రం నుండి ఎన్నో విషయాలు నేర్చుకొవొచ్చు. అలంకారికులు భరతుడు , అనందవర్ధనుడు, దండి, జగన్నాథుడు మొదలగు వారు చెప్పిన కావ్య సూత్రాలను అప్పటి సంప్రదాయాలను, ప్రాచీనకళల యొక్క ప్రాధాన్యత గురించి మరియు నవరసాల గురించి చాలా చక్కగా తెలుసుకోవచ్చు.

### 4.బాలవ్యాకరణం(104)

భాష, వర్ణాలు, ఉచ్చారణ మొదలగున వాటితో పాటు సంధులు, సమాసాలు, భాషాభాగాలను భాషకు ఉపయోగించి సంస్కృతంలో మరియు తెలుగులో అక్షరాలను ఏ విధంగా ఉచ్చారించారో నేర్చుకొవొచ్చు. ఉదాహరణకు సంస్కృతంలో రామః అని తెలుగులో రాముడు అని ఈ విధంగా ఎన్నో విషయాలు బాలవ్యాకరణంతో నేర్చుకొవొచ్చు.

# 2వ సెమిస్టర్ పేపర్స్

**1.ఆధునిక సాహిత్య చరిత్ర (201)**

ఈ పేపర్ లో 1875 తర్వాత కాలం నుండి వచ్చే కవుల గురించి తెలుసుకుంటాం . ఉదాహరణకు కందుకూరివీరేశలింగం, గురజాడ అప్పారావు గారు, శ్రీశ్రీ, కాళోజీ, సింగిరెడ్డి నారాయణరెడ్డి మొదలగు ఆధునిక కాలంలో వచ్చిన రచనల గురించి తెలుసుకుంటారు. నూతన ప్రక్రియలలో వెలువడిన సాహిత్యాన్ని చదివి ఆనందిస్తారు.

**2.సంప్రదాయ కవిత్వం - పాఠ్యాంశాలు(202)**

ఈ పేపర్ లో రామదాసు కీర్తనలు , శ్రీ విల్లిపుత్తూరు వర్ణన వంటి కథలు ఉంటాయి. ఇవి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉంటాయి. నూతన ప్రక్రియలలో వెలువడిన సాహిత్యాన్ని చదివి ఆనందిస్తారు.

**3.ఆధునిక సాహిత్య - విమర్శ(203)**

సాహిత్య విమర్శ గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేస్తారు. 19 వ శతాబ్దం క్రితం ప్రారంభమైన విమర్శ విద్యార్థులకు ఉత్తేజనిస్తుంది. కొత్త పరిశోధనలు మొదలు అయ్యాయి. సమాజంలో ఒక వ్యక్తిని చూడాగానే విమర్శ రూపంలో వర్ణిస్తామో అదేవిధంగా ఒకరు రాసినటువంటి రచన గానీ ఇంకేదైనా గానీ విమర్శ ద్వారా వర్ణించవచ్చు అని తెలుసుకుంటారు. ఆధునిక విమర్శకు ఆద్యులు కట్టమంచి రామలింగారెడ్డి అని గ్రహిస్తారు.

**4.ఛందస్సు - అలంకారాలు(204)**

మొదటి సెమిస్టర్ లో వ్యాకరణం చదివిన విధంగానే ఇక్కడ ఛందస్సు - అలంకారాల గురించి తెలుసుకుంటారు . జాతులు, ఉపజాతులు , వృత్తజాతి పద్యాల లక్షణాలు తెలుసుకుంటారు. అలంకారాలను గురించి తెలుసుకుంటారు. వీటి ద్వారా సొంతంగా పద్యాలు సృష్టించవచ్చు అని గ్రహిస్తారు.

# 3వ సెమిస్టర్ పేపర్స్

## 1.ఆధునిక కవిత్వం పాఠ్యాంశాలు(301)

3వ సెమిస్టర్ లో ఆధునిక కవిత్వం పాఠ్యాంశాలు అనేది ఒక పేపర్ ఇందులో ఆధునిక కవిత్వం అంటే ఏమిటి? ఎప్పుడు వచ్చింది? ఆధునిక కవిత్వంలో ఏ ఏ కవులు ఉన్నారు వారు ఏ ఏ రచనలను రాసారో నేర్చుకుంటారు.

## 2.భాషా శాస్త్ర పరిచయం(302)

ఈ పేపర్ ద్వారా భాషా శాస్త్రం గురించి భాషా శాస్త్ర అభివృద్ధిని గురించి భాషా శాస్త్రం యొక్క గొప్పతనం గురించి నిఘంటువుల నిర్మాణం గురించి శాస్త్ర సాంకేతిక రంగాలలో భాషా వినియోగం గురించి తెలుసుకుంటారు.

## 3.జానపద విజ్ఞానం(303)

ఈ పేపర్ ద్వారా జానపదులు అంటే ఎవరు? జానపదుల యొక్క సాంఘిక ఆచారాలు వారి యొక్క జీవన విధానం మొదలగునవి తెలుసుకుంటారు. జానపదల ప్రదర్శన కళారూపాలను గురించి తెలుసుకుంటారు.

సమాజానికి దూరంగా ఉన్న వారిని గురించి తెలుసుకుంటారు.

## 4.తెలుగు పరిశోధన (304)

ఈ పేపర్ ద్వారా పరిశోధన అనగానేమి? పరిశోధన నిర్వచనాలు, పరిశోధనా పద్ధతులు వాటి లక్ష్యాలు ప్రయోజనాలను గురించి తెలుసుకుంటారు. పరిశోధన ఏ విధంగా చేయాలి? పరిశోధన అంశాల ఎంపిక ఏమిటి? పరిశోధన ప్రయోజనాలను గురించి తెలుసుకుంటారు.

## 5.బొమ్మెర పోతన ప్రత్యేక అధ్యయనం(305)

ఈ పేపర్ ద్వారా బొమ్మెర పోతన యొక్క జీవితం వారి రచనలు వాటి విషయాలు, భాగవతం గురించి తెలుసుకుంటారు.

దీని ద్వారా ఆధ్యాత్మిక వాతావరణం పెంచుకొని దేవుడి పట్ల భక్తి శ్రద్ధలతో ఉంటారు.

# 4వ సెమిస్టర్ పేపర్స్

## 1.ఆధునిక కవిత్వం వికాసం(401)

ఆధునిక కవిత్వం లో ఉండే కవుల విషయాలు వారు తెలిపిన భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం, మొదలగున వాటిని గురించి తెలుసుకుంటారు. వీటి ఆధారంగా సమాజ నిర్మాణానికి అవసరమైన చైతన్యం, జ్ఞానం కలుగుతుంది.

## 2.తెలుగు భాషా పరిణామం(402)

తెలుగు భాష మార్పులను గురించి ఇక్కడ గమనిస్తారు తెలుగు, తెనుగు, ఆంధ్ర, పదాల వ్యాప్తి వాటి విశేషాలను తెలుసుకుంటారు. తెలుగు కావ్యయుగంలో ప్రబంధ యుగంలో , వివిధ యుగాలలో మార్పు ఎలా చెందిందో తెలుసుకుంటారు. భాషా శైలిలో జరిగిన మార్పులను గురించి తెలుసుకుని నేడు ఉపయోగిస్తారు.

## 3.గిరిజన విజ్ఞానం(403)

ఈ పేపర్ ద్వారా గిరిజనులలో తెగలను గురించి గిరిజనుల యొక్క ఆచార సంస్కృతులను గురించి తెలుసుకుంటారు. సమాజానికి దూరంగా ఉన్న వారిలో నేడు వచ్చిన మార్పులు తెలుసుకుంటారు.

## 4.తెలంగాణ సాహిత్య వైతాళికులు(404)

ఈ పేపర్ ద్వారా తెలంగాణ సాహిత్యంలో కృషిచేసిన కవులను గురించి తెలుసుకుంటారు వారు రచించిన రచనలకు వారు పొందిన అవార్డులను గురించి కూడా తెలుసుకుంటారు. తెలంగాణ వైతాళికులు ఆదర్శంగా తీసుకుని జీవితాల్ని మార్చుకోవొచ్చు.

## 5.ప్రాజెక్ట్ (405)

మూడవ సెమిస్టర్ లో పరిశోధనకు అనుగుణంగా నాలుగవ సెమిస్టర్ లో ప్రాజెక్టు ఉంటుంది. ఇది విద్యార్థి ప్రాజెక్టుగా సమర్పించాలి. దీని ద్వారా రచన పద్ధతి మరియు పరిశోధన ప్రగతిని నేర్చుకుంటారు.

## తెలుగు కోర్స్ ఉపయోగాలు

సాహిత్య, సాంస్కృతిక జీవన విధానాలతో విద్యార్థులకు అవగాహన కల్పించడం.

సాహిత్య చరిత్ర యొక్క పద్ధతులను ఎలా అధ్యయనం చేయాలో విద్యార్థులకు సహాయం చేయడం .

వివిధ వయసుల రాజకీయ, మత, సాంస్కృతిక జీవన విధానాలతో విద్యార్థులకు అవగాహన కల్పించడం.

సాహిత్య చరిత్ర యొక్క పద్ధతులను ఎలా అధ్యయనం చేయాలో విద్యార్థులకు సహాయం చేయడానికి ఉపయోగపడుతుంది.

వివిధ తెలుగు మాండలికాల మూలాన్ని విద్యార్థులకు పరిచయం చేయడం.

పరిపాలనలో ఉపయోగించడంలో ప్రామాణిక భాష యొక్క ఆవశ్యకత యొక్క ప్రాక్టికాలిటీని ప్రదర్శించడానికి ఉపయోగిస్తారు.

సాంప్రదాయ / సాంప్రదాయ తెలుగు వ్యాకరణం గురించిన ఆలోచనలను అర్థం చేసుకోవడానికి, విశ్లేషించడానికి, మూల్యాంకనం చేయడానికి మరియు ప్రతిస్పందించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం.

పురాతన కవిత్వం, ఇతిహాసం మరియు వ్యాకరణ పదజాలం యొక్క లక్ష్యాలు మరియు లక్షణాలను అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు వీలు కల్పించడం.

సామాజిక - రాజకీయ, సాంస్కృతిక మరియు ఆర్థిక పరిస్థితులతో విద్యార్థులకు పరిచయం చేయడం .

## తెలుగులో M.A తర్వాత కెరీర్ మరియు ఉద్యోగ అవకాశాలు

M.A. డిగ్రీ ఉన్న తెలుగు గ్రాడ్యుయేట్‌లకు అనేక ఉద్యోగ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి.

టీచింగ్ అనేది అత్యంత ప్రబలమైన మరియు డిమాండ్ ఉన్న ఉద్యోగం. తెలుగు భాషకు అర్హత కలిగిన ఉపాధ్యాయుల అవసరం ఎక్కువగా ఉంది. టీచింగ్ కాకుండా, ఒకరు అనువాదకునిగా వృత్తిని కొనసాగించవచ్చు. అయితే, ఈ రంగంలో పని అవకాశాలు పరిమితం. వ్యాఖ్యాతలు

సీక్వెన్షియల్ ఇంటర్ప్రెటర్, జనరల్ ఇంటర్ప్రెటర్ మరియు లైజన్ ఇంటర్ప్రెటర్‌తో సహా వివిధ పాత్రలలో పని చేయవచ్చు.

మీరు టీచింగ్‌ని కెరీర్‌గా కొనసాగించాలనుకుంటే, మీరు బి.ఎడ్‌లో చేరవచ్చు. ప్రోగ్రామ్, దీనికి కనీస అవసరంగా గ్రాడ్యుయేట్ డిగ్రీ అవసరం. ఈ సబ్జెక్టులో గ్రాడ్యుయేట్‌లు వివిధ వృత్తిపరమైన మార్గాలను అనుసరించవచ్చు, వీటిలో బోధన, అనువాదం మరియు ఫ్రీలాన్సర్‌గా పనిచేయడం వంటివి విద్యా సంస్థలు సాధారణంగా విదేశీ భాషా పాఠ్యాంశాలను బోధించడానికి ఈ సబ్జెక్ట్‌లో నిపుణులను కోరుకుంటాయి. అనువాదకులు శాస్త్రీయ, సాహిత్య, సాంకేతిక మరియు వ్యాపారంతో సహా వివిధ విభాగాలలో పనిచేస్తారు. భాషా రంగంలో, ఫ్రీలాన్సింగ్ అనేది సరికొత్త ట్రెండ్. అనువాద బ్యూరోలు, పబ్లిషింగ్ కంపెనీలు, పరిశోధనా రంగంలో, అంతర్జాతీయ సంస్థలు, హెూటల్ రంగం మరియు ట్రావెల్ ఏజెన్సీలు ఫ్రీలాన్సర్లుగా పనిచేయవొచ్చు.